ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి






వివరాలు మెయిన్‌లో

రైతాంగానికి వెన్నుదన్నుగా వ్యవసాయ కళాశాల

# విభేదాలు వీడి చేయి చేయి కలపాలి

## సూర్యాపేట మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

## జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/సూర్యాపేట :** నాయకుల మధ్య ఉన్న విభేదాలను వీడి చేయి చేయి కలిపి మున్సిపల్ ఎన్నికల్లో సూర్యాపేట మున్సిపాలిటిపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని సూర్యాపేట ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రానున్న మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అతిపెద్ద పార్టీ అని నాయకుల మధ్య విభేదాలు సహజంగానే ఉంటాయని అన్నారు. వాటన్నింటిని సమన్వయంతో పరిష్కరించుకొని ముందుకు సాగాలన్నారు. తాను ఇంచార్జి మంత్రిగా ఏ సమస్య వచ్చినా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకవచ్చి వాటికి పరిష్కార మార్గం చూపుతానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. మరో రెండు గ్యారెంటీలు మిగిలిపోయాయని వాటిలో అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఫించన్, వృద్ధులకు రూ.4వేల ఫించన్ ఇవ్వాల్సి ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనందున కాస్త ఆలస్యం జరిగిందని అయినా ప్రజలకు ఇచ్చిన హామీలను త్వరలో తప్పక నెరవేరుస్తామని చెప్పారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిలు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో వచ్చిన విజయాలే మున్సిపల్ ఎన్నికల్లో కూడా సాధించాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల్లో పట్టులేకున్నా ఇతర పార్టీల నుండి గెలుపొందిన వారిని తమ పార్టీలోకి తీసుకవచ్చి మున్సిపల్ స్థానాలు దక్కించుకుందని విమర్శించారు. ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటిలో మొత్తం 48 వార్డులు గెలుచుకొని దివంగత నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి అంకితం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతు భాస్కర్, తండు శ్రీనివాస్ యాదవ్, అనుములపురి రవి బాబు, డాక్టర్ రామ్మూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో జాన్‌పహాడ్ ఉర్సు నిర్వాహణ... యంత్రాంగం మౌనం

## ఉర్సు ఆధ్యాత్మిక ఉత్సవంగా నిలవాలంటేనిర్లక్ష పాలనకు తెరపడాలి

## పవిత్ర ఉర్సు ఉత్సవ వైఫల్యానికి బాధ్యులు ఎవరు?

## వక్ఫ్‌బోర్డు నిర్లక్ష్యం... సమస్యల వలయంలో పవిత్ర ఉర్సు ఉత్సవం

## ఉర్సులో అస్తవ్యస్త ఏర్పాట్లు, అడ్డగోలు వసూళ్లు



**ప్రజాపక్షం/పాలకవీడు:** ఆధ్యాత్మిక ప్రశాంతతను ప్రసాదించాల్సిన జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఈ సారి అవస్థల ఉత్సవంగా మారింది. వేలాదిమంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర కార్యక్రమం, పరిపాలన వైఫల్యాలు, వక్ఫ్‌బోర్డు నిర్లక్ష్యం, సౌకర్యాల లేమితో సమస్యల వలయంలో చిక్కుకుంది. ఉర్సు రోజుల్లో దర్గా పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడుతుంటే వారికి కనీస వసతులు కల్పించడంలో సంబంధిత శాఖలు ఘోరంగా విఫలమయ్యాయి.

కనీస సౌకర్యాలు లేక అల్లాడిపోతున్న సైదన్న భక్తులు తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి స్థలాలు వంటి ప్రాథమిక సదుపాయలు కనీస స్థాయిలో కూడా లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇది ఉర్సా పరీక్షా అన్న స్థాయిలో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉర్సు రోజుల్లో ట్రాఫిక్ నియంత్రణ ఇబ్బందిగా మారింది. అంబులెన్స్ వెళ్లేందుకు కూడా మార్గంలేని పరిస్థితి నెలకొనడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. భక్తుల సంఖ్యకు తగిన పోలీస్ బందోబస్తు లేకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే యంత్రాంగం స్పష్టంగా కన్పించకపోవడంతో ప్రమాదకర పరిస్థితులకు అహ్వానం పలికినట్టేనని భక్తులు హెచ్చరిస్తున్నారు.

**వక్ఫ్‌బోర్డు పనితీరుపై పలు అనుమానాలు....**

దర్గానిర్వహణలో వక్ఫ్ కమిటి పారదర్శకతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్‌బోర్డు అధికారులతో కుమ్మక్కై భక్తులను నిలువుగా దోచుకుంటున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వినపిస్తున్నాయి. ఉర్సు సందర్భంగా ఒక్క గొర్రెపోతు, లేదా మేకపోతును హలాల్ చేస్తే వేయి రూపాయల నుండి రెండువేల వరకు, దర్గాలో ఫలిహాలిస్తే రూ.వేయి నుండి 1500 రూపాయల వరకు, తలనీలాలు అర్పిస్తే 200 నుండి ఐదు వందల రూపాయల వరకు భక్తులను బెదిరించి వారి వద్దనుండి అడ్డగోలుగా దోచుకుంటారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అనధికార దుకాణాలు... అధిక వసూళ్ల దోపిడి....**

ఉర్సు పరిసరాల్లో అనుమతిలేని దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. భక్తుల నుంచి ఇష్టానుసారంగా ధరలు వసూలు చేయడం పట్ల ఎవరికి ఫిర్యాదు చేయాలో కూడా స్పష్టత లేదు.

**పారిశుద్ధ్య లోపాలతో ఆరోగ్యానికి ముప్పు**

చెత్త తొలగింపు సరిగా జరగక దర్గా పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారాయి. ఇది వ్యాధుల ముప్పుకు దారితీసే పరిస్థితి అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వక్ఫ్ బోర్డును ప్రభుత్వాన్ని, జిల్లా యంత్రాంగాన్ని తక్షణమే స్పందించాలంటూ భక్తులు డిమాండ్ చేస్తున్నారు.



## ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం/చివ్వెంల :** ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకున్న లబ్ధిదారుడు షేక్ సఫియా గృహ ప్రవేశం చేయగా ఆయన వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డితో కలిసి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇళ్ళు నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండున్నర ఏండ్లలో మరికొంత మంది లబ్ధిదారులకు నిర్మించి ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, నాయకులు పందిరి మల్లేష్ పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక మోడల్ పాఠశాలలో శుక్రవారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని స్థానిక తహశీల్దార్ హరికృష్ణ విద్యార్థులకు ఓటు యొక్క అవశ్యకతను వివరించారు. ఓటు వేయడంలో నిర్లక్ష్యం వహించొద్దని, ఓటు హక్కు వచ్చిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోని ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో హక్కులతో పాటు ప్రజలకు బాధ్యతలు కూడా ఉంటాయని, ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాము, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతాజీ యువజన సమాఖ్య కృషి అభినందనీయం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** గ్రామంలో యువతను మేల్కొల్పాలని ఉద్దేశంతో నేతాజీ యువజన సమాఖ్య చేస్తున్న పనులు అభినందనీయమని తహసిల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను రెండు రోజులు నిర్వహించారు. అందులో భాగంగా రెండవ రోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కబడ్డీ పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై జగన్‌లు హాజరయ్యారు. కబడ్డీ పోటీల్లో మొదటి విజేతగా ఫ్రెండ్స్ యూత్ రెండో విజేతగా శాలివాహన సంఘం జట్లు నిలిచాయి.





## సహజ కాన్పుకి గర్భిణి స్త్రీలకు అవగాహన

**ప్రజాపక్షం/అర్వపల్లి :** ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు సహజ కాన్పుపై అవగాహన కల్పించాలని జిల్లా ప్రోగ్రాం అధికారి ప్రసిద్ధ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించి గర్భిణీ స్త్రీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ నగేష్, సిబ్బంది బిచ్చు నాయక్, ఆనంద్, లలిత, ఉపేందర్, సునీత, మాధవి, వీరయ్య, అనుషాలు ఉన్నారు.

## విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టేలా కృషిచేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** విద్యార్థిని, విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టేలా తల్లిదండ్రులు కృషి చేయాలని జూనియర్ కళాశాలలో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన పూర్వ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఇంటర్‌మీడియెట్ ప్రత్యేక అధికారి భీమ్ సింగ్, జిల్లా ఇంటర్‌మీడియట్ బోర్డు అధికారి భాను నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య అధ్యక్షతన జరిగింది. సమయాన్ని వృధా చేయకుండా లక్ష్యసాధన దిశగా విద్యార్థులు దృష్టి కేంద్రీకరించాలన్నారు. కళాశాలలో ఇటీవల మధ్యాహ్న భోజనం సౌకర్యాన్ని కల్పించామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధ్యాపకులు ప్రసాద్, వాసు, గురవయ్య, కృష్ణ, నవీన్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసిలను అణిచివేస్తున్న ప్రభుత్వం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ప్రతి రంగంలో అణిచివేస్తున ప్రభుత్వంపై బీసీలు తిరగబడాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం దక్కించుకున్న తరువాత బీసీలను ప్రతి రంగంలో అణచివేస్తున్న ప్రభుత్వంపై బీసీలందరు పార్టీలకతీతంగా తిరగబడి పోరాటం చేయాలని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయకుండా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడం దారుణమన్నారు. బీసీలను ప్రభుత్వం అణిచివేత ధోరణి అవలంభిస్తున్నారని, ఇకనైనా మానుకోకపోతే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ కనుమరగవుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జక్క నాగేశ్వర్‌రావు, కొర్రపిడిత సురేష్, రమేష్, ఉపేందర్, వెంకటేష్, వినోద్, కుమార్, ఆదిత్య, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## క్షయరహిత సమాజం కోసం కృషి చేయాలి



**ప్రజాపక్షం/అర్వపల్లి :** క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ నవీన్ అన్నారు. సీతారాంపురం గ్రామంలో ఏసిఎఫ్ టిబి ఆక్టివ్ కేసు నిర్ధారణ శిభిరం ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 10 మందికి పరీక్షలను నిర్వహించారు. ఎవరికైనా టిబి వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే పూర్తిగా నయం అయ్యే జబ్బు అన్నారు. క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసి 2027 వరకు భారతదేశం నుండి పూర్తిగా నిర్మూలించాలని కోరారు. ఏవరికైనా క్షయ లక్షణాలు ఉంటే, మధుమేహ వ్యాధిగ్రస్తులు స్థానిక సిబ్బంది వద్ద పరీక్షలు చేయించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే మందులను వాడి వ్యాధిని అదుపులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ బిచ్చు నాయక్ హెల్త్ సూపర్‌వైజర్ లలిత, టిబి నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్ గిరిజ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాహం స్టెయిన్ వర్థంతి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** హత సాక్షి గ్రాహం స్టెయిన్ 26వ వర్థంతిని సూర్యాపేట నియోజక వర్గ పాస్టర్స్ ఫెలోషిఫ్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ ముఖ్య అతిధిగా నివాళులర్పించి మాట్లాడారు. గ్రాహం స్టెయిన్ ఆస్ట్రేలియాకు చెందిన గొప్ప మిషనరీ ఆయన జనవరి 23 1999లో తన ఇద్దరు కుమారులతో సహా ఒడిశాలోని మనోహర్‌పూర్‌లో దారుణంగా హత్యకు గురయ్యారన్నారు. ఆయన తన కుమారులతో కలిసి జీపులో ప్రయాణం చేస్తూ రాత్రి వేల మంచు కురుస్తున్న సమయంలో చలికి జీపు ఆపి నిద్రిస్తుండగా దుండగులు నిప్పు పెట్టి జీపు కాల్చిన సంఘటనలో ముగ్గురు హత్యచేయబడి ఆ రోజుల్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు. ఆమె సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 2005లో పద్మశ్రీ పురస్కారం అందించి గౌరవించిందన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ కోక యేసురత్నం, పాస్టర్ కొమ్ము హోసన్నా, పాస్టర్ రెడ్డిపల్లి ప్రేమ్‌సాగర్, పాల్వాయి అజయ్, కత్తుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 60 ఏండ్లు నిండిన వారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** 60 ఏండ్లు నిండిన ప్రతి వ్యక్తికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన పట్టణంలోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్స్‌కు ఎలాంటి ఆర్థిక వనరుల ఉండవని పైగా వారు ఆ వయస్సులో పుణ్య తీర్థాలు దర్శించుకోవాలనే కోరిక ఉంటుందని కాని ఆర్థిక భారం వల్ల వారికి ఆ కోరిక తీరకుండానే మిగిలిపోతుందని సుదూర ప్రాంతంలో ఉన్న తమ సంతానం దగ్గరికి వెళ్లాలన్నా ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో అనేక సమస్యలు పడుతున్నారని వారి ఆవేదనను అర్థం చేసుకోని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 60 సంవత్సరాల వయస్సు ఉన్న వృద్ధులందరికి ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలని ఇందుకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాల్సిన అవసరం కూడా లేదని ఇప్పుడు స్కూల్ పిల్లలకు, పాత్రికేయులకు, మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించినట్లయితే వారికి కూడా బస్సు సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని త్వరలో తమిళనాడులో జరిగే ఎన్నికల్లో పురుషులు కూడా ఉచిత బస్సు సౌకర్యం కలిగిస్తామని ఒక రాజకీయపార్టీ ప్రకటించిందని ఇప్పటికే



ప్రపంచంలో కొన్ని దేశాల్లో అందరికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించే దేశాలు ఉన్నాయన్న విషయాన్ని పాలకులు గమనించాలని ఆయన కోరారు. అలాగే సొంత ఇల్లు లేక మరణించిన వారి మృతదేహాలను ఎక్కడ ఉంచాలో తెలియక అవస్థలు పడుతున్నారని, అందువల్ల ప్రతి గ్రామంలో వైకుంఠధామం అలాగే వైకుంఠ గృహాలను కూడా ప్రభుత్వం నిర్మించాలని, ఇల్లు లేని వారికి ఆ ఇంట్లో పార్థివ దేహాలను ఉంచేందుకు కర్మకాండలను నిర్వహించుకునేందుకు అనువుగా అన్ని సౌకర్యాలతో ప్రతి గ్రామంలో వైకుంఠ దామం మాదిరిగా వైకుంఠ గృహం నిర్మించాలని ఆయన సూచించారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, డాక్టర్ జాడి రాజు ఉన్నారు.

## మిర్యాలగూడ వాసి శ్రీలతకు డాక్టరేట్ పట్టా



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని రెడ్డికాలనీకి చెందిన విద్యుత్ శాఖ రిటైర్డ్ అకౌంట్ ఆఫీసర్ తూముల నారాయణ సుగుణల కూతురు శ్రీలతకు ఉస్మానియా యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగంలో పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టాను అందించారు. శ్రీలత స్మార్ట్ సీడ్స్ సెలక్షన్ , క్రాప్ ఈల్డ్ ప్రిడిక్షన్ అనే అంశంపై కార్న్ సీడ్, మైజ్ సీడ్, ఇండియన్ ఇండియన్ ఈల్డ్ డేటా సెట్స్ ఆధారంగా మెషిన్ లెర్నింగ్ అండ్ డీప్ లెర్నింగ్ మోడల్స్‌లో పరిశోధన సాగించి ఉస్మానియా ప్రొఫెసర్ డాక్టర్ పివి.సుధా పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధన వల్ల మన్నికైన సీడ్స్‌ని ఆటోమేటిక్‌గా చేసుకోని తద్వారా రైతులు పంట దిగుబడిని పెంచుకోవడానికి రైతులకు, వ్యవసాయ నిపుణులకు ఉపయోగకరమైందని శ్రీలత తెలిపారు. డాక్టరేట్ సాధించిన శ్రీలను రాష్ట్ర విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, నేతినూరి దామోదర్, విద్యుత్ సిబ్బంది గొడిశాల ముత్తయ్య, రిషిర, శ్రీనివాసచారి, కోడిరెక్క రవికుమార్, సీతారామారావు, నామిరెడ్డి దయాకర్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, బంధువుల అభినందించారు.



## 25న జరిగే ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మునగాల:** ఈనెల 25వ మండల పరిధిలోని నర్సింహపురం గ్రామంలో స్వర్ణభారతి చారిట్రబుల్ ట్రస్టు, శ్రీకోదండ రామ స్వామి సేవా సమితి సౌజన్యంతో మెగా కంటి ఆపవరేషన్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో రమేష్ దీన్‌దయాల్, నర్సింహపురం గ్రామసర్పంచ్ వేమూరి సత్యనారాయణ, ఉపాధిహామీ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ యామిని లు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అవసరమైతే వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ సూర్యాపేట లయన్స్ క్లబ్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. పోస్టర్ ఆవిష్కరించిన వారిలో ఉపాధి హామీ ఏపీవో శైలజ, విజయరాఘవపురం, నర్సింహాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉపేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/మునగాల:** ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు నిండిన తర్వాత తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఎంపిడివో రమేష్ దీన్‌దయాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రాణతుల్యమైన ఓటును బాధ్యతగా వినియోగించుకుని, భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, డిప్యూటి తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, ఎడి యామిని, ఎపీవో శైలజ, బిఎల్‌వోలు సంధ్యారాణి, మాణిక్యమ్మ, మణెమ్మ, యల్లమ్మ, రూప, అనంతుల శ్రీను, అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ మేటివేషన్ ఎంతో అవసరం



**ప్రజాపక్షం/కోదాడ:** నేటి విద్యార్థులకు సెల్ఫ్ మోటివేషన్ ఎంతోఅవసరమని ప్రముఖ ఆర్థిక నిపుణులు వంగ రాజేంద్రప్రసాద్ అన్నారు. అమృత రామానుజరావు ట్రస్టు ఆధ్వర్యంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల మనో వికాసం కోసం మోటివేషనల్ క్లాస్ ఏర్పాటు చేశారు. ముందుగా సరస్వతి మాత విగ్రహనికి పూలమాలలువేసి, నేతాజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా డబ్బును ఏలా మేనేజ్ చేయడమెలా విషయమై ఉపన్యసించారు. కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ, ఆర్ట్ ట్రస్టు చైర్మన్ శేషప్రసాద్, ట్రస్టు సెక్రటరీ మంత్రిప్రగడ శ్రీధర్‌రావు, సభ్యులు కొండపల్లి గోపి, సీనియర్ పాత్రికేయులు కోట ప్రసాద్, రాజకీయనాయకులు కొమరగిరి రంగారావు, న్యాయవాది అక్కిరాజు యశ్వంత్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## సంఘం భవనం కోసం వినతి పత్రం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని గుర్రపు తండా గ్రామ పంచాయతీకి మహిళా సంఘం భవనంను మంజురు చేయాలని కోరతూ శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ రమావత్ సేవానాయక్ ఎంపిడివో స్వర్ణలతకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సేవానాయక్ మాట్లాడుతూ గిరిజన మహిళలో చైతన్యం ఏర్పరిచి స్వయం సంవృద్ధి పథకాలతో వారు ఆర్థికంగా ఎదగడానికి, చర్చించుకోవడానికి మహిళ సంఘం భవనాలు తండాలలో ఉపయోగపడతాయని అన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ భూదాన్ పోచంపల్లి** : పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ తెలంగాణా ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో ఉచిత శిక్షణకు అర్హులైన యువతీ యువకులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. రెండు నెలల స్వల్పకాలిక ఇంటర్ ఉత్తీర్ణతతో డాట ఎంట్రీ ఆపరేటర్, డిగ్రీ ఉత్తీర్ణ తతో ట్యాలీ, బీకాం ఉత్తీర్ణతతో పైతాన్, ఎస్ఎస్‌సి ఉత్తీర్ణ తతో ఆటోమొబైల్‌లలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. విధ్యార్థులు తమ ఒరిజినల్, జిరాక్స్ సర్టిఫి కెట్స్, ఆధార్, క్యాస్ట్, ఫొటొలతో సంస్థలో హజరు కావ లెను. ఆడ్మిషన్లకు చివరి తేది ఈ నెల 27. పూర్తి వివ రాల కోసం ఫోన్ నంబర్లు 9133908000, 9133908111, 9133908222, 9948466111 సంప్రదించాలని సంస్థ డైరెక్టర్ కిషోర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## చేనేతల సమస్యలపై రిలే నిరాహార దీక్ష



**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండల కేంద్రంలో చేనేత కార్మికుల ఆధ్వర్యంలో రెండోరోజు రిలే నిరాహార దీక్షకు రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు శాంతి కుమార్, జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు గుర్రం నరసింహ, ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామ చంద్రం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ పల్సర్ రమేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అప్రోచ్ పార్టీ నాయకులు పబ్బు స్వామి, పులపాక సత్యనారా యణ తదితరులు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ అధ్య క్షులు మిర్యాల భాస్కర్, సిపిఎం పట్టణ కార్యదర్శి గార్దాసు నరసింహ, దొంతర జగన్మోహన్, విగ్నేష్, రవీందర్, బాల నరసింహ పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా హైదరాబాదులోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండ ర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్య క్షులు గూడూరు భాస్కర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, నియోజకవర్గ అధ్య క్షులు సాబన్ కార్ వెంకటేష్, భువనగిరి మండల అధ్య క్షులు జిన్న మల్లేష్ ముదిరాజ్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు అశోక చారి, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శివకుమార్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జయంతి

**ప్రజాపక్షం/గరిడేపల్లి**: అజాద్ హింద్ ఫౌజ్ అధినేత శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని శుక్రవారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నేతాజీ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సైదులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : భువనగిరి పట్టణం లోని శ్రీ మహాలక్ష్మి ధర్మశాలలో ధర్మశాల కమిటీ చైర్మన్ మంచికంటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి గణపతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హోమములో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా అర్చకులు, ధర్మశాల కమిటీ సభ్యులు, మహిళలు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వదించారు. ధర్మశాల చైర్మన్ ఎమ్మెల్యేను పట్టు శాలువా కప్పి ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం ఎంతో వైభవంగా వీరాజిల్లిన ధర్మశాలకు పూర్వవైభవాన్ని తీసుకొ స్తామన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. వసంత పంచమి వేడుక లకు విచ్చేసిన, గ్రంథాలయ జిల్లా చైర్మన్ ఆఫీస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్, టిపిసిసి మాజీ నెంబర్ తంగళ్ళపల్లి రవికు మార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటే శ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కూర వెంకటేష్, మాజీ అధ్యక్షులు కుక్కదూగు సోమయ్య, రైస్ మిల్లర్స్ అసో సియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సేవాదళ్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజు పాల్గొన్నారు.

## గ్రామీణ యువతను ప్రోత్సహించడానికి క్రీడా పోటీలు



**ప్రజాపక్షం/బీబీనగర్** : గ్రామీణ ప్రాంత యువతను ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు పార్లమెంటు నియోజకవర్గంలో గ్రామీణ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గూడూరు గ్రామంలో గల బిర్లా ఉన్నత పాఠశాల మైదానంలో గ్రామీణ క్రీడా పోటీ లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంత యువతలో నైపుణ్యతను వెలి కితీయడానికి కబడ్డీ, క్రికెట్ వంటి పోటీలు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, బిజెపి జిల్లా అధ్య క్షులు అశోక్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, ధనం జయ్, కాసం వెంకటేశ్వర్లు, వేముల అశోక్, దాసరి మల్లేశం, అంబటి తరుణ్ రెడ్డి, మండల అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా సదస్సును జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : ఫిబ్రవరి 3న యాద గిరిగుట్టలో నిర్వహించే ఎంఆర్‌పిఎస్ యాదాద్రి భువ నగిరి జిల్లా సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై విజ యవంతం చేయాలని ఏంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరల రమేష్ మాదిగ పిలుపునిచ్చారు. గత మూడు దశాబ్దాలకు పైగా దళితుల అభివృద్ధి మాదిగల సంక్షేమానికి అర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదే శానుసారం శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా రహదారి బంగ్లాలో జిల్లా అధ్యక్షులు బూసి మహేష్ మాదిగ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరల రమేష్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా అణిచివేతకు గురై సామాజికంగా విలువేయబడిన దళితుల అభి వృద్ధి కొరకు ఈ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషనుకు రూ.10 వేల కోట్లు వెంటనే కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భైరపాక నాగరాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి బలంల పరశురాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బొట్ల శ్రీనివాస్, జిల్లా ఉపా ధ్యక్షులు ఇటికాల శ్రీనివాస్ ఎంఆర్‌పిఎస్ కొంపెల్లి వెంకట్, జిల్లా నాయకులు పల్లెపాటి నరసింహ, ఎన్.గోపాల్, భువనగిరి మండల ఇంచార్జ్ ఇటిక్యాల బాలరాజ్, ఆలేరు మండలాధ్యక్షులు సురేష్ కుమార్, యాదగిరిగుట్ట మండలాధ్యక్షులు శ్రీకాంత్ కుమార్, ఎం.రామచందర్, నత్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గం స్థాయి కబడ్డీ క్రీడలను ప్రారంభం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)**: ప్రధానమంత్రి సంసద్ క్రీడల కార్యక్రమానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మ ణ్‌కు సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మెమోరండం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలకు నిలయమైన ఆత్మకూర్ మండల కేంద్రంలో జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి ఆలేరు నియోజకవర్గ స్థాయిలో మండల కేంద్రంలో కబ్బడి, వాలీబాల్, కోకో అనేక క్రీడలను నిర్వహించడం జరిగిందని అన్నారు. డాక్టర్ కె.లక్ష్మ ణ్‌నే ఆత్మకూరు గ్రామానికి స్టేడియం, తిమ్మాపూర్ ఎక్స్ రోడ్ నుండి సబ్ స్టేషన్ వరకు బీటీ రోడ్డు, ఎస్టీ ఆర్ కాలనీలో సిసి రోడ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసు చందర్ గౌడ్, ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, గజరాజు కాశీనాథ్, మజ్జిగ నరేష్, బండారు సత్యనారాయణ, నేతాజీ యువజన మండలి అధ్యక్ష కార్యదర్శులు దొంతరబో యిన మురళీకృష్ణ, యాస మహేందర్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

**ప్రజా పక్షం/ఆత్మకూర్(యం)** : ప్రధాన మంత్రి సం సద్ క్రీడామహోత్సవంలో భాగంగా ఆలేరు నియో జకవర్గం స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను రాజ్యసభ సభ్యులు లక్ష్మ ణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనశైలిలో క్రీడలు ఒక భాగం, క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు.



## మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : పదవ తరగతి విద్యార్థులకు సాక్షి దిన పత్రిక ఆధ్వర్యంలో ఉచితంగా అందజేస్తున్న స్టడీ మెటీరియల్ సద్వి నియోగం చేసుకోవాలని తహసిల్దార్ శేషగిరిరావు, ఎంఈఓ సబిత అన్నారు. శుక్రవారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని అడ్డగూ డూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 23 మంది విద్యార్థులకు సాక్షి స్టడీ మెటీరియల్‌ను తహసిల్దార్ శేషగిరిరావు, ఎంఈఓ సబిత అంద జేశారు. అలాగే కంచనపల్లిలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశా లలో 50 విద్యార్థులకు సర్పంచ్ చెడే అంబేద్కర్ సాక్షి మెటీరియ ల్‌ను అందజేశారు. కోటమర్తి జడ్పీహెచ్ఎస్‌లో 12 మంది విద్యార్థు లకు సర్పంచ్ పాశం విష్ణువర్ధన్ రావు, ప్రధానోపాధ్యాయులు రాజా వర్ధన్ రెడ్డి మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు ప్రధానోపాధ్యాయులు వెంకటాద్రి, కస్తూర్బా పాఠశాల ఇంచార్జ్ ఎస్.ఓ సరిత, సూపర్డెంట్ దేవేందర్, సాక్షి రిపోర్టర్ దాసరి బాలకృష్ణ, డిప్యూటీ తాహసిల్దార్ నరసింహారావు, ఉపాధ్యాయులు కూరాకుల రవీందర్, లక్ష్మ ణ్, నరేష్ పాల్గొన్నారు.

## లెర్నింగ్ మెటీరియల్ పంపిణీ




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి పట్టణ కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా శుక్రవారం నేతాజీ యువజన సంఘం భవనంలో చిత్రపటానికి, స్థానిక చౌర స్తాలో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల పదవ తరగతి విదార్థిని విద్యార్థులకు నేతాజీ జయంతి వసంత పంచమి సందర్భంగా 500 పరీక్ష పలకలను ఎగ్జామ్ పాడ్స్ లను ముఖ్య అతిదులుగా మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డిలు బహుకరించి మంచి ఫలితాలను సాధిం చాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సంఘం అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు డబ్బికార్ సాహేష్, వేముల పాండు రామ్ నర్సింహ, ప్రధాన కార్య దర్శి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి వంగూరి రాజు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవం



**ప్రజాపక్షం/రామన్నపేట** : ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపే టలో శుక్రవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం మాట్లా డుతూ ఓటు వేయడంలో నిర్లక్ష్యం వహించొద్దని, ఓటు హక్కు వచ్చిన ప్రతి ఒక్కరూ తమ యొక్క ఓటును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. తదనంతరం సిబ్బంది చేత, విద్యార్థుల చేత ఓటరు ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ జే.చినబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం.అనిత, టి.శ్రీని వాసులు, డాక్టర్ నీలిమ, డాక్టర్ జి.సునీత, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ డి.కిషన్, డాక్టర్ పి.బ్రహ్మం పాల్గొన్నారు.

## లింగ బసవేశ్వర స్వామి ఆదాయం రూ.9 లక్షలు

**ప్రజాపక్షం/బీబీనగర్** : మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల శ్రీ లింగం బసవేశ్వర స్వామి వార్షిక ఆదాయం రూ.9 లక్షల 68 వేల 661 వచ్చినట్లు ఆలయ చైర్మన్ సంధిగారి బసవయ్య తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో స్వామి వారి హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్, కార్యనిర్వహణ అధికారి గోలి నరేందర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం

**ప్రజాపక్షం/త్రిపురారం:** భారత రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. శుక్రవారం జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామపంచాయతీ పాఠశాలల్లో అధికారులు ప్రజాప్రతినిధులు ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు బాధ్యతగా వినియోగించుకోవాలన్నారు.ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిది అని అన్నారు.ఈకార్యక్రమంలో ఆర్ఐ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన విహార యాత్ర



**ప్రజాపక్షం/మర్రిగూడ** :మండల పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల,జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థుల విజ్ఞాన విహార యాత్రలో భాగంగా జనవరి 20,22 తేదీలలో సుమారు 500 మంది విద్యార్థులు 9 బస్సులలో రెండు విడతలుగా వైజ్ఞానిక విహారయాత్ర విజయవంతంగా ముగించి,విజయవంతమైన కార్యక్రమాలను విజయవంతంగా ముగించున్నారు. ఈ సందర్భంగా టూర్ విజయవంతం చేసేందుకు కృషి చేసి సహకరించిన,ఉపాధ్యాయ బృందం, శ్రీనివాస్,కర్మాకర్, వెంకటయ్య, లింగస్వామి,రజియుద్దీన్,రమణ,శంకర్,ధోరతి,కోమలి,భవాని,సాజిదా,నస్రత్,లక్ష్మి అభినందించారు.

## యువకుడి మృతదేహానికి నివాళులు



**ప్రజాపక్షం/నకిరేకల్:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని శివాలయం కాలనీలో నివాసం ఉంటున్న తండు శివరాం గౌడ్ (21) మృతి చెందడంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, దహన సంస్కారాల కోసం రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం

**ప్రజాపక్షం/నూతనకల్ :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంతోపాటు అన్ని కార్యాలయాలలో, పాఠశాలల్లో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహాశీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఓటర్ దినోత్సవం నిర్వహిస్తూ ప్రజలకు తమ హక్కులపైన, విద్యార్థులకు ప్రజాస్వామ్య తమ హక్కులపైన అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమీషన్ ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఓటర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# త్వరలో బిఆర్ఎఓయూ అల్యూమినియం సమ్మేళనం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో(బిఆర్ఏఓయూ) ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పది అధ్యయన కేంద్రాలలో డిగ్రీ,పీజీ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల (అల్యూమినియం)ఆత్మీయ సమ్మేలాన్ని త్వరలో నిర్వహిస్తున్నట్లు బిఆర్ఏఓయూ అల్యూమినియం నోడల్ అధికారి డాక్టర్ బి.ధర్మ నాయక్ తెలిపారు.నల్లగొండ రీజినల్ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ బి.ధర్మ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి వచ్చిన కాలంలో విద్యారంగలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారు. ఇప్పటి వరకు ఈ వర్సిటీ నుండి 10 లక్షల మంది గ్రాడ్యుయేట్లు పట్టాలు పొందారని గుర్తుచేశారు. వర్సిటీని పూర్తిస్థాయి డిజిటల్ యూనివర్సిటీగా మారుస్తామని, ఇప్పటికే అడ్మిషన్ల ప్రక్రియను ఆన్ లైన్ లో చేశామని వెల్లడించారు.త్వరలో నిర్వహించబోయే ఉమ్మడి నల్లగొండ జిల్లా పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి విసి ఘంటా చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. అదేవిధంగా అకడమిక్ డైరెక్టర్ పప్పచక్రపాణి, రిజిస్ట్రార్ విజయ్ కృష్ణారెడ్డి, ఎల్ఎస్ఎస్టీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ల సమన్వయం తో రాష్ట్రవ్యాప్తంగా పూర్వ విద్యార్థుల సమ్మేళన అన్ని జిల్లాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో ఉన్న అల్యూమినియం విద్యార్థుల ను బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు. విలేకరుల సమావేశంలో నల్లగొండ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్ బొజ్జ, మహిళా డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ రాజారామ్, అల్యూమినియం అధ్యక్షులు, సైదాబాబు, ఉపాధ్యక్షులు శివకుమార్ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య ఉన్నారు.




# నూతన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/డిండి;** గుండ్లపల్లి మండల పరిధిలోని చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఆవరణలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం శుక్రవారం అత్యంత వేడుకగా జరిగింది. ఈసందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు , గ్రామస్తు సమక్షంలో ప్రజాప్రతినిధులను ఘనంగా గౌరవించుకున్నారు. నూతన సర్పంచ్ మీసాల రామచంద్రయ్య, ఉప సర్పంచ్ చిట్టెమ్మ, వార్డు సభ్యులను గెజిటెడ్ హెడ్మాస్టర్, పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలు, పూల మాలతో సత్కరించారు. ఇదే వేదికపై రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎస్ఐ బాలకృష్ణ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై కీలక సూచనలు చేశారు.



ఈకార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. మండల విద్యాధికారి గోప్యానాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ శ్రీను, ఎంపివో, ఎస్టి హాస్టల్ వార్డెన్ సైదానాయక్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ నాగరాజు, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ భవనాల కోసం పరుగులు తీస్తున్న అధికారులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రభుత్వం అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను ఖాళీ చేయాలని, ఖాళీ చేయని అధికారులు అద్దె తామే భరించాలని ఆదేశాలు రావడంతో అధికారులు ప్రభుత్వ భవనాల కోసం పరుగులు తీస్తున్నారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ కొన్ని ఖాళీ భవనాలను గుర్తించి వాటిని కేటాయిస్తూ ఆదేశాలివ్వగా ఇంకా అనేక అద్దె భవనాల్లో ఉన్న కార్యాలయాల అధికారులు తమకు కూడా కలెక్టర్ కేటాయిస్తే బాగుండేనని అంటున్నారు. మిర్యాలగూడ పట్టనంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఎన్ఎస్పీ క్యాంప్‌లోని ఎఈ3 క్వార్టర్‌ను కేటాయించగా అందులోకి మారారు. అదేవిధంగా మిర్యాలగూడ మండల పరిషత మీటింగ్ హాల్‌ను వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయానికి కేటాయించగా వారు అందులోకి మారుతున్నారు. అదేవిధంగా ఇంకా కేటాయిస్తే వెళ్దామని చూస్తున్న ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు, దామరచర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాలు ఇరుకు అద్దె భవనాల్లో ఉన్నాయి. వాటి యజమానులు ఖాళీ చేయాలని చెబుతుండగా నేడు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని అర్థం చేసుకున్న భవనాలు అద్దెకు ఇవ్వడానికి జంకుతున్నారు. ఇవిగాక అంగన్‌వాడి కేంద్రాల భవనాలకు గత మూడు నెలలుగా అద్దె రావడం లేదని, భవన యజమానులు కూడా ఖాళీ చేయాలంటున్నారని తెలిసింది. మిర్యాలగూడలో ఒక్క ఐసీడీఎస్ వారికే ప్రాజెక్టు కార్యాలయాలకు ప్రభుత్వ భవనాలు దక్కలేదు. ఎన్ఎస్పీ క్యాంపులో ఖాళీగా ఉన్న క్వార్టర్ కోసం ప్రాజెక్టు అధికారులు ప్రయత్నిస్తున్నారని తెలిసింది.

## లయన్స్ క్లబ్ నేత్రదానం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోని శివాజీనగర్‌కు చెందిన మంచు కొండ శంకర్ గారి తల్లి పిచ్చమ్మ శుక్రవారం తెల్లవారుజామున పరమపదించారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ లయన్స్ క్లబ్ సభ్యులు స్పందించి, కుటుంబ సభ్యుల సహకారంతో నేత్రాలను సేకరించారు. సేకరించిన నేత్రాలను నల్గొండ ఐ డొనేషన్ సెంటర్‌కు అందజేశారు. ఒకరి నేత్రదానం ద్వారా ఇద్దరికి చూపు లభిస్తుందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు రేపాల సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం ట్రస్ట్ చైర్మన్ ఎన్. రామ్మోహన్రావు, లయన్స్ క్లబ్ కార్యదర్శి సూర్యచంద్రరావు,ఐ డొనేషన్ టెక్నీషియన్ జానీ పాల్గొన్నారు.



## మిర్యాలగూడ ఎంఇఒగా ధర్మానాయక్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ ఎంఈవోగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.ధర్మానాయక్ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. ఉపాధ్యాయులు, సంఘాలు, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో మండల విద్యాశాఖను బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో ధర్మానాయక్‌ను పలువురు టీఎస్‌పీఆర్‌టీయూ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీఎస్‌పీఆర్‌టీయూ నాయకులు మునగాల రాంరెడ్డి, అనుముల సైదిరెడ్డి, పాదూరి యాదగిరిరెడ్డి, గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, వెంకటరమణాచారి పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతో లాభాలు

**ప్రజాపక్షం / చండూరు:** అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికరమైన ఆహారంతో శరీరానికి ఉపయోగపడే ఎన్నో లాభాలు ఉంటాయని వాటిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఇడికూడ సర్పంచ్ పాల్వాయి రమాదేవి అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ యాదమ్మ ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ ఆరోగ్య కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలుగా సర్పంచ్ పాల్వాయి రమాదేవితో కలిపి పదిమంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారులు, బాలింతలు, గర్భిణీల కోసం అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికరమైన ఆహారాన్ని అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శోభ, జ్యోతి, ఉప సర్పంచ్ కడారి నర్సింహ్మ పాల్గొన్నారు.

## యువత సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** సీఎం కప్ క్రీడా పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షురాలు సంకరమద్ది శ్రావ్య సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారన్నారు. అదేవిధంగా సూర్యాపేట నియోజక వర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాటలో నడుస్తూ యువతలో క్రీడా స్పూర్తిని రగిలించేందుకు ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నట్లు గుర్తు చేశారు. జిల్లా క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా కీర్తిని రాష్ట్రస్థాయిలో చాటాలని ఆకాంక్షించారు.

## ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలే లక్ష్యం

**ప్రజాపక్షం/నాంపల్లి:** రాబోయే ఇంటర్ పరీక్షలకు విద్యార్థులు తమ సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి మంచి ఫలితాలు తెచ్చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్ రావు అన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు అధ్యాపకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు అధ్యాపకుల సమన్వయం ఎంతో అవసరమన్నారు. ఈ సమావేశం అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ప్రభుత్వ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి సంగమం సొసైటీ చైర్మన్ ఈద శేఖర్ సామాజిక వేత్త కర్నాటి శ్రీహరి,కళాశాల అధ్యాపకులు వెంకన్న,రజినీకాంత్,శ్రీనివాస్,శిరీష,సైదులు,బ్రహ్మచారి,మహేశ్వర్ రెడ్డి,మధుసూదన్,లోకేష్,సృజన్ కుమార్ పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా రవీందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన గాదె రవీందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన ట్రస్మా జిల్లా సర్వసభ్య సమావేశంలో రవీందర్‌రెడ్డిని జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతోపాటు ప్రధాన కార్యదర్శిగా అలుగుబెల్లి శ్యామ్‌సుందర్ రెడ్డి, కోశాధికారిగా జూలూరి శ్రీనయ్యలు ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సమస్యల పరిష్కారానికి ట్రస్మా కీలక పాత్ర పోషించిందని, ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు సంఘం వంతెనలా పనిచేసుతందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల హక్కుల సాధన కోసం ట్రస్మా సంఘం చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాధుల మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొలనుపాక రవికుమార్, రామకవచం నాగరాజు, ముక్కామల రామ్‌మోహన్, నిరంజన్‌రెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.





## సంఘ బంధం నిర్మాణానికి స్థలదాత

**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని కుంకుడుపాముల గ్రామంలో సంఘ బంధం కార్యాలయానికి స్థలం కావాలని అడగగానే మాజీ సర్పంచ్ బొక్క యాది రెడ్డి తన పాత ఇంటి స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. స్థలం ఇచ్చిన దాతకు గ్రామ పాలకవర్గం, సంఘ బంధం సభ్యులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## యూరియా అందించాలి

**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** రైతుల పంటలకు సరిపడా యూరియా అందించాలని సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. రైతులు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా 4బస్తాలు యూరియా బుకింగ్ చేసుకోగా వారికి కేవలం ఒకటే బస్తా ఇవ్వడం సరికాదన్నారు.ఇదేమిటని అడిగితే ఇతర పంటల పేరుతో బుక్ చేశారు కావున ఎకరాకు కేవలం ఒక బస్తా మాత్రమే ఇవ్వాలని కలెక్టర్ గారి మీటింగ్‌లో చెప్పారని సమాధానం చెబుతున్నారన్నారు. అదేవిధంగా ఒక యూరియా బస్తాకు 266 రూ.లకు గాను రూ.300 లతో పాటు అదనంగా హమాలీ ఖర్చుల భారం రైతుల మీద మోపడం సరికాదు. వారి వెంట సిపిఎం నాయకులు తంగేళ్ల నాగమణి, పిండి వెంకటరెడ్డి,రవీందర్ రెడ్డి,చింతచర్ల శ్రీను, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** మండల పరిధిలోని గజాలపురం గ్రామంలో ఈమధ్య నే ఏర్పాటు అయినా గ్రామ పంచాయతీ పాలన సభ్యులు గ్రామానికి చెందిన గ్రామ సిబ్బంది కుక్క మూడి వెంకటయ్య ను ఎలాంటి కారణం లేకుండా తొలగించడాన్ని నిరసిస్తూ మాల మహానాడు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రవి ఆధ్వర్యంలో వెంకటయ్యను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఎంపీవో సంగీతకు వినతి పత్రాన్ని అందించారు.

## బ్రహ్మోత్సవాలకు నూతన ఉత్సవ కమిటీ ఏర్పాటు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** ఈనెల 23 నుండి చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం నూతన ఉత్సవ కమిటీని దేవాదాయ శాఖ ఏర్పాటు చేసింది.ఈఉత్సవ కమిటీలో ధర్మకర్తలుగా వారాల రమేష్,రంగ శ్రవణ్ కుమార్, మందుల నరసింహ, కొమ్ము శ్రీను,గౌరీదేవి లక్ష్మయ్య, రేగట్టే శ్రీనివాస్ రెడ్డి, నల్ల అనిత, బోలుగూరి గోపాలకృష్ణ, ఇదుకుల సంపత్ కుమార్,ప్రజ్ఞాపురం సత్యనారాయణ, లింగస్వామి,వీరవెల్లి రఘునాథ్, కమ్మలపల్లి మల్లేష్, గద్ద గూటి యాదయ్య లను ప్రకటించింది. వీరి పదవి కాలం ఈనెల 23 నుండి 31 వరకు 9 రోజుల పాలనగా నియమించినట్లు దేవదాయ శాఖ ఆడిషనల్ కమిషనర్2 ఉత్తర్వులు జారీ చేశారు.



## ఆధునిక హంగులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు




**ప్రజాపక్షం/నల్లగొండ (నందికొండ)** :ఆధునిక హంగులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూపొందించుకుంటున్నాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగార్జునసాగర్ ప్రధానాచార్యులు దాసరి రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షలలో, పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రతిభను కనబరిచేందుకు సంసిద్ధత చేస్తున్నామని తెలిపారు. ఫిబ్రవరి మొదటివారం నుండి వార్షిక పరీక్షల్లో భాగంగా ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు.ఫిబ్రవరి 25 నుండి వార్షిక థియరీ పరీక్షలు జరుగుతున్నందున తల్లిదండ్రులు విద్యార్థులను ఇంటి వద్ద ప్రత్యేకత చూపాలని కోరారు.కళాశాలలో అండర్ 19 జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పగిళ్ల చంద్రమ్మ, అధ్యాపకులు బోడ సతీష్ చంద్ర,చింతపల్లి వెంకటయ్య,ఏ.ప్రసన్నలక్ష్మి,కొమరగిరి సైదమ్మ, నాగుల గోపాలకృష్ణ,ఉప్పల మణిదీప్ బంగారు ఉపేంద్ర చారి,జనార్ధన్, శంకర్, మాధురి, మెరీనా జాన్ రెడ్డి,ఫాతిమా,దివ్య పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించి యువ ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు.

**నేడు పర్యావరణ విద్య పరీక్ష:** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు నేడు పర్యావరణ విద్య పరీక్ష ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం ఒకటి ఒంటిగంట వరకు కళాశాలలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రధాచార్యులు దాసరి రాజశేఖర్ తెలిపారు. విద్యార్థులు సమయాన్ని పాటించి పరీక్షకు హాజరుకావాలని సూచించారు.

## సర్పంచ్ శిక్షణ కార్యక్రమంలో సర్టిఫికెట్ అందుకున్న సర్పంచ్



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచులకు పోచంపల్లిలోని స్వామి రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్‌లో ఐదు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో తుర్కపల్లి మండలంలోని జేతురాం తండా గ్రామ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ శిక్షణలో అధికారుల సమక్షంలో సర్టిఫికెట్ తీసుకున్నారు. 5 సంవత్సరాల పాలనలో విధి, విధానాలు సర్పంచ్‌కు ఉండాల్సిన బాధ్యతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులు హక్కుల గురించి గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో ఏవిధంగా ప్రజలకు సుభిక్షమైన పాలన అందించాలో నేర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర రావు, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, డిఎల్పిఓ శ్రీకాంత్ రెడ్డి, భువనగిరి, చౌటుప్పల్ డిఎల్పిఓ ప్రతాప్ నాయక్, తుర్కపల్లి ఎంపీఓ వెంకటేశ్వర్లు, వివిధ మండలాల ఎంపీఓలు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

## నకిరేకల్ సీఐ బదిలీ వెనక ఆంతర్యం ఏమిటి..?




**ఐదు నెలల తొమ్మిది రోజుల్లోనే మార్పు**

**వివాదాలు – వైరల్ వీడియో – ఆరోపణలే కారణమా**

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యన్. వెంకటేష్ ను ఐజీపీ కార్యాలయానికి అటాచ్ చేయడం వెనుక అసలు కారణాలేమిటన్న ప్రశ్నలు ఇప్పుడు సర్వత్రా వినిపిస్తున్నాయి. సాధారణ పరిపాలనా చర్యగా అధికారులు పేర్కొంటున్నప్పటికీ, తక్కువ వ్యవధిలోనే జరిగిన ఈ బదిలీపై అనేక అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి.2025 ఆగస్టు 13న నకిరేకల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన అధికారి, కేవలం ఐదు నెలల తొమ్మిది రోజులకే, అంటే 2026 జనవరి 22న బదిలీ కావడం గమనార్హంగా మారింది. సాధారణంగా సీఐ స్థాయి అధికారులకు ఇంత తక్కువ కాలంలో బదిలీలు అరుదేనన్న అభిప్రాయం పోలీస్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.మీడియాలోని ఒక విభాగంలో వచ్చిన కథనాల ప్రకారం, అదే పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్‌తో సీఐకి వివాహేతర సంబంధం ఉందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఆరోపణలు బహిరంగంగా చర్చకు రావడంతో, శాఖ ప్రతిష్ఠపై ప్రభావం పడిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా, నకిరేకల్‌లో జరిగిన ఒక అధికారిక కార్యక్రమానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. యూనిఫాంలో ఉన్న పోలీస్ అధికారి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులకు ఆహారం వడ్డిస్తున్న దృశ్యాలు ఆ వీడియోలో కనిపించాయి. ఈ ఘటనపై నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. పోలీస్ అధికారి విధి పరిమితులు దాటాడన్న ఆరోపణలు వినిపించాయి.ఈ అన్ని పరిణామాలు ఒకదాని వెంట ఒకటి వెలుగులోకి రావడంతో, సీఐ బదిలీ యాదృచ్ఛికమా? లేక వివాదాల ప్రభావమేనా? అన్న సందేహాలు బలపడుతున్నాయి.

**సీఐ పోస్టుపై ఆసక్తి:** నకిరేకల్ సీఐ పోస్టు ఖాళీ కావడంతో, ఆ బాధ్యతలపై ఆసక్తి పెరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నియోజకవర్గంలో పనిచేస్తున్న కొందరు సిఐలు, వెయిటింగ్‌లో ఉన్న అధికారులు, గతంలో నకిరేకల్‌లో విధులు నిర్వహించిన సిఐలు ఈ పోస్టుపై దృష్టి పెట్టినట్లు సమాచారం. నకిరేకల్‌కు తదుపరి సిఐగా ఎవరు నియమితులు కాబోతున్నారన్న దానిపై పోలీస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. రాజకీయంగా ప్రాధాన్యత కలిగిన నియోజకవర్గం కావడంతో, ఈ నియామకంపై ప్రత్యేక దృష్టి నెలకొన్న పరిస్థితి ఉంది.

## చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా బోగారం కనుక మాధవి కూతురు, కడారి సంధ్య కు మార్తెల ఇద్దరికీ కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మధ్యపురి ఐలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



## నేడు హన్మంత్ చంద్రన్న వర్ధంతి

**ప్రజాపక్షం/దేవరకొండ;** దివంగత కార్మిక నాయకుడు, ప్రజల మనిషి దేవరకొండ మాజీ సర్పంచ్ స్వర్గీయ డ్రైవర్ హన్మంత్ చంద్రన్న 21వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం దేవరకొండ పట్టణ నడిబొడ్డున కల చంద్రన్న కాంస్య విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించిన అనంతరం స్థానిక కోదండ రామాలయంలో అన్నదాన కార్యక్రమం, ఈ సంవత్సరం నుండి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన చంద్రన్న గోల్డ్ మెడల్ రూ. 50వేలు దేవరకొండ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యానభ్యసించి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి సన్మానం, చంద్రన్న గోల్డ్ మెడల్ బహుకరించడం జరుగుతుందని చంద్రన్న అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు పాల్గొనాలని చంద్రన్న కుమారులు హన్మంతు వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్ తెలిపారు.

## అజీమ్ ఘడ్ చక్కర ఘని జాతర



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని గోనకోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని అజీమ్ ఘడ్ ప్రాంతం (బాపన్‌కుంట) ప్రాంతంలో చక్కెర ఘని జాతర ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. గురువారం గంధం ప్రారంభమై, శుక్రవారం పరిసర గ్రామాల ప్రజలతో అజీమ్ ఘడ్ ప్రాంతమంతా (బాపన్‌కుంట) వద్ద వ్యాపార సముదాయాలు ప్రజలతో కిక్కిరిసిపోయి జాతరను ప్రజలు ఆనందోత్సవాల మధ్య చర్కర ఘని దేవుని భక్తులు పూజించి మొక్కులు తీర్చుకుంటారు. ఈ జాతర సందర్భంగా గోనకొల్ గ్రామ సర్పంచ్ కొసిరెడ్డి రాజేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. పరిసర గ్రామాలైన జేత్యతండా, కాళ్యతండా, బొగ్గులదోన సర్పంచ్‌లు తీజు నాయక్, కిషన్‌నాయక్, శ్రీవాణిలు పాల్గొన్నారు.

## కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బక్కి నరసింహులు పిలుపునిచ్చారు. ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా యాదగిరిగుట్టలో ఆయన మాట్లాడారు. పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తదనంతరం కొండ కింద తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణానికి లోకేష్ బాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ భువనగిరి పార్లమెంటరీ అధ్యక్షులు కుందారపు కృష్ణా చారి, ఆలేరు ఇన్చార్జి రేగు బాలనరసయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు డీజే మూర్తి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవులు, నాయకులు నర్సింగరావు పాల్గొన్నారు.

## సామూహిక శ్రీమంతాలు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని గూడూరు గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బింగి అలివేలుమంగ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు చీరే సారె పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసనా మరియు 36 నెలల పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, భాషబోయిన బాల ప్రసాద్, రామిడి కుమార్ రెడ్డి, తూర్పునూరి అశ్విని బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వసంతి పంచమి వేడుకలు



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో మాడుగులపల్లి మండలం చిరుమర్తి, పుచ్చకాయల గూడెం,గుర్రప్పగూడెంలో గల అంగన్వాడి సెంటర్లలో సిడిపిఓ ఆదేశానుసారం వసంత పంచమి సందర్భంగా పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాన్ని సూపర్ వైజర్ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా చిరుమర్తి గ్రామ సర్పంచ్ కూరెళ్ళ నాగమణి వెంకట చారి,పుచ్చాకాయల సర్పంచ్ రాయరాపు ఉమారాణి వెంకన్న హాజరయ్యారు.



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా సర్పంచ్ అకిటి ప్రమీల ఆధ్వర్యంలో అంగన్వాడి విద్యార్థులకు పలకలను అందించి అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగలక్ష్మి, ఆశా వర్కర్ అనిత,రేవల్లి రజిత,మమత కందికట్టే అనిత, శేషలేటి రేణుక పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** పట్టణంలో గల అంగన్వాడి సెంటర్‌లో వసంత పంచమి పురస్కరించుకొని శుక్రవారం పట్టణ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, విద్యార్థుల చేత అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త విజయలక్ష్మి, వార్డు సభ్యురాలు పిట్టల శ్యామల తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** వసంత పంచమి సందర్భంగా శుక్రవారం స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నూతన విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. పదవ, తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థుల చేత తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. నేతాజీ యువజన సంఘం సౌజన్యంతో విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష అట్టలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విశ్వనాథం, డైరెక్టర్ స్వాతి పాషా, నవీన్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామన్నపేట :** మండల కేంద్రంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్లో వసంత పంచమి(సరస్వతీ పూజా)కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ చదువుతల్లి సరస్వతీమాత చిత్రపటానికి పూజలు చేసి, శాస్త్రోక్తంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారం





భించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అస్మా, నాగరాజు, సుధా రాణి, శాంతి, మమత, రాజేశ్వరి, అనిత, ముత్యాలుపాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామన్నపేట :** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి పుట్టిన రోజును పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో పురోహితుల సమక్షంలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె.వి.ఎన్.ఎస్ మణి, ఉపాధ్యాయులు రషీద్, మురళి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని ఘడియ గౌరారం గ్రామంలో వసంత పంచమి సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ సక్కుబాయి, ఆ గ్రామ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్‌రావు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఆదిరాల కృష్ణయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్, సుపర్‌వైజర్ ప్రసన్న, అంగన్వాడి టీచర్స్ లక్ష్మమ్మ, పల్లపు వెంకటమ్మ, ఉజ్జిని వీణ, ఆయాలు ఆదిరాల పద్మ, ప్రేమలత పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలోని అంగన్‌వాడీ1 కేంద్రంలో శుక్రవారం వసంత పంచమి (సరస్వతి పూజా) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీలో విద్యార్థులకు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పునర్వసు చేతుల మీదుగా అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులు ఎల్లప్పుడు విద్యార్థులపై ఉండాలని, విద్యార్థులకు నైపుణ్యం, విజ్ఞానం పెంపొందించాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రేణుక, స్వప్న, ఆశా కార్యకర్తలు నజ్మా, సరిత, చంద్రశేఖర్, వీరస్వామి, సాయి, తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అర్వపల్లి :** సర్వ విద్యలకు ఆధారం సరస్వతి దేవి అని రామన్నగూడెం సర్పంచ్ కర్నాటి వెంకయ్య అన్నారు. శుక్రవారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా గ్రామంలోని బాలబాలికలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన బాలబాలికలకు పలకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నీరజ, అంగన్‌వాడీ టీచర్ పుష్పలత, వార్డు సభ్యులు తవిటి సైదులు, ముడావత్ తనేష్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నూతనకల్ :** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలను వేద పండితుల నడుమ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న గౌడ్, మొగుళ్ళ వెంకటనారాయణ గౌడ్, మహ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్, మొగుళ్ల మధుసూదన్ గౌడ్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** సామూహిక అక్షరభ్యాసం కార్యక్రమంను మండల పరిధిలోని రంగాపురం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు అమ్మ ఒడిని నుంచి పాఠశాలకు చేరిన 8 మంది విద్యార్థులకు పుష్పాలతో స్వాగతం పలికారు. అంతే కాకుండా సరస్వతి మాత జన్మదినం సందర్భంగా క్షయంలేని అక్షరం అవశ్యకతను ఉపాధ్యాయుడు చారుగండ్ల రాజశేఖర్ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామిశెట్టి లక్ష్మయ్య, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు సుగుణ పాల్గొన్నారు.







**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవికి పూజలు నిర్వహించి, చిన్నారులకు వేద పండితుల సామూహిక అక్షరాభ్యసం చేయించారు. సరస్వతిదేవి వేషధారణలో పిల్లలు ఆలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు మాట్లాడుతూ సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత చదువులను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## నేతాజీని ఆదర్శంగా తీసుకోవాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఏబివిపి నగర కార్యదర్శి పర్వతం దినేష్ నేతాజి సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నగర గర్ల్స్ కన్వీనర్ సుష్మిత, నగర సంయుక్త కార్యదర్శి కుమార్, హేమంత్, చరణ్, చిరు పాల్గొన్నారు.





## సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ధైర్యశాలి, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద ఆయన విగ్రహానికి పులమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

పరాక్రమ దివస్ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట చరిత్ర విభాగం ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.చిన్నబాబు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అర్వపల్లి :** ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని జడ్పిహెచ్ఎస్ కొమ్మాల పాఠశాలలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, హరీష్, మాధవి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** బ్రిటీష్ గుండెల్లో రైలు పరిగెత్తేలా చేసిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అని ఆర్‌విఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు మామిడి శోభన్ బాబు అన్నారు. శుక్రవారం ఎస్సార్ ప్రైమ్ స్కూల్‌లో నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, బీరప్ప, గోపి, జానకి రాములు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** స్వాతంత్ర సమర యోధులు, ఆజాద్ హిందూ ఫౌజ్ నిర్మాత నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా హై స్కూల్ ఆవరణలో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహనికి నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేతాజీ యువజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు దొంతరబోయిన మురళి కృష్ణ, యాస మహేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్ష విరమింప చేసిన చేనేత జౌళి



**ప్రజాపక్షం/వలిగొండ** :వలిగొండ మండల కేంద్రంలో గత రెండు రోజులుగా చేనేత కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాస్ సందర్శించారు. చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు జిల్లా నందయ్య మాట్లాడుతూ వలిగొండ మండలంలో 150 మంది చేనేత కార్మికులకు రూ.1 కోటి 8 లక్షల నాలుగు వేలు రుణమాఫీ, 315 చేనేత కార్మికులకు నేతన్న పొదుపు 8 నెలలుగా పెండింగ్లో ఉన్నాయని వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఏడి శ్రీనివాస్ మాట్లాడుతూ రుణమాఫీకి సంబంధించి రెండు మూడు రోజుల్లో నిధులు విడుదలవుతాయని చెక్కులు అందజేస్తామని హామీ ఇచ్చారు. నేతన్న పొదుపు, ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని తెలియజేశారు. ఏడి శ్రీనివాస్ హామీ మేరకు చేనేత కార్మికులు రిలే నిరాహార దీక్షను విరమించారు. ఏడి శ్రీనివాస్ స్థానిక ఎమ్మార్వో దశరథ కార్మికులకు నిమ్మరసం అందజేసి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం గౌరవ అధ్యక్షుడు సాయి యాదగిరి, పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు, కార్మిక సంఘం అధ్యక్షులు జిల్లా నరేందర్ పాల్గొన్నారు.

### 108వ లింగ ప్రతిష్ట ప్రసిద్ధ శైవక్షేత్రం

# చెర్వుగట్టు రామలింగేశ్వరుని క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు

**నగరోత్సవంతో ప్రారంభమైన జాతర**

**25న తెల్లవారు జామున కల్యాణం**

**భక్తులకు సకల సదుపాయాల ఏర్పాట్లలో దేవాదాయ శాఖ**



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** తెలంగాణలోని ప్రసిద్ధ శైవ క్షేత్రాలలో ఒకటిగా విరాజిల్లుతున్న నల్గొండ జిల్లాలోని నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు క్షేత్రం కోరిన వారికి కొంగు బంగారం గా శివనామస్మరణతో మారుమోగుతుంది. శుక్రవారం పార్వతీ సమేత జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు జిల్లా కేంద్రం నల్గొండ లోని రామాలయం నుండి నగరోత్సవ కార్యక్రమంతో ప్రారంభమాయ్యాయి. ఈ నెల 30 తేదీ వరకు వారం రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. లోక కల్యాణార్థం త్రేతయుగం లో పరశురాముడు స్వయంగా ప్రతిష్టించిన 108 శివలింగాల్లో చివరిదిగా చెర్వుగట్టు క్షేత్ర లింగం గా చరిత్ర చెప్పుతుంది. 65 నెంబర్ జాతీయ రహదారికి కూత వేటు దూరంలో నార్కట్ పల్లి పట్టణ కేంద్రం నుండి 4 కి. మీ. దూరంలో ఉన్నా ఈ ఆలయం భక్తులకు కొంగు బంగారం గా నిలుస్తు, భక్తుల నుండి నీరాజనాలు అందుకుంటుంది. ఈ క్షేత్రాన్ని దర్శించుకుంటే సకల బాధలు తీరి సిరి సంపదల చేకూర్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.



**ఆలయ విశిష్టత :** చెర్వుగట్టు క్షేత్రంలో 300 మీటర్ల ఎత్తులో ఉన్న కొండ గుహల్లో స్వయంభువుగా వెలిసాడు. భక్తులు రాళ్ళ మధ్యలో నుండి పైకి వెళ్లి స్వామికి అభిషేకలు చేస్తూ దర్శించుకుంటారు. ముఖ్యంగా కొండా చివర ఉన్న ఇరుకైనా మూడు గుండ్ల దారి నుండి శివోహం శివోహం అంటూ నడుస్తు ఉంటే బాధలు అన్ని తొలిగిపోతాయాన్ని భక్తుల విశ్వాసం. భక్తి భావం లేని వారు ఆ గుండ్ల మార్గంలో వెళ్లి తే ఇరుక్కుపోతారని చెప్పుతున్నారు. అందుకే దీన్ని ముక్తి మార్గం అని కూడా అంటున్నారు. ప్రతి అమావాస్యకు జోగినిలు వచ్చి బోనాలు సమర్పించడం ఇక్కడ ప్రత్యేకత. స్వామి వారి దర్శనం కోసం ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వేల సంఖ్యలో వస్తుంటారు. మానసిక ఒత్తిడి కి గుర్రైన వారు చెర్వుగట్టులో నిద్ర చేస్తే మానసిక ప్రశాంత లభిస్తున్నాదని భక్తుల విశ్వాసం.

**ఆలయ ప్రత్యేకత :** తెలంగాణ శ్రీశైలం గా నల్గొండ జిల్లా లోనే ప్రసిద్ధి గాంచిన చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి అర్థ నారిశ్వరుడు కావడంతో ప్రత్యేకంగా జోగినిలు, శివశత్తులు ప్రతి అమావాస్యకు బోనాలు సమర్పించడం ప్రత్యేకతగా చెప్పుకుంటారు. అంతే కాకుండా ఆరోగ్యాలు బాలేని వారికి, బాగా చేతబడికి గుర్రైన వారు ఈ క్షేత్రానికి వచ్చి నిద్ర చేస్తుంటారు. ఈ క్షేతంలో అమావాస్య రోజు నిద్ర చేసిన వారికి అనుకున్న పని అవుతుంది, కోరుకున్న పని కొంగున పడుతుంది. ఏ పనికైనా రామలింగేశ్వర స్వామి అన్ని విధాల సహాయ పడతాడని ఇక్కడికి వచ్చే భక్తులు చెప్పుతున్నారు.

**సల్వాది మోహన్ బాబు ఆలయ ఇఒ :**

అత్యంత వైభవం గా జరిగే శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా 4 నుంచి 5 లక్షల మంది భక్తులు రానున్నారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా మంచి నీటి సౌకర్యం, పరిశుభ్రత, పారిశుద్యంపై కలెక్టర్ సమక్షంలో, నల్గొండ ఆర్ డి ఓ పర్యవేక్షణలో జిల్లా అధికారుల సమన్వయంతో ఏర్పాట్లలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నమ్మన్నారు. అదేవిధంగా తండపతండాలుగా భక్తులు స్వామి వారి కళ్యాణం రోజు రానున్న నేపథ్యంలో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా భారీ బందోబస్తూ అదేవిధంగా గుట్ట పైకి వాహనాలు రాకపోకలను నిషేధించామన్నారు. భక్తుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లను, మంచినీటి ట్యాంక్ లను ఘాట్ రోడ్డులో ఏర్పాటు చేశామన్నారు.



**బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు:**

ఈనెల 23వ తారీకు నుండి నల్గొండ పట్టణ కేంద్రం నుండి ప్రారంభమయ్యాయి.

25వ తారీఖు ఆదివారం (తెల్లవారితే సోమ వారం ఉ.4 గంటలకు ) స్వామి వారి కళ్యాణ మహోత్సవం.

27 వ తారీఖు మంగళవారం (తెల్లవారితే బుధవారం ఉ.4 గంటలకు) శ్రీ స్వామి వారి అగ్ని గుండాలు

28వ తారీఖు బుధవారం (తెల్లవారితే గురు వారం ఉ.6 గంటలకు) దోపోత్సవం అశ్వావాహన సేవా

29వ తారీఖు గురువారం ఉదయం మహా పూర్ణహుతి, సాయంత్రం పుష్పోత్సవం,ఏకాంత సేవలు

39వ తారీకు శుక్రవారం సాయంత్రం గ్రామహోత్సవము చెరువుగట్టు ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో నిర్వహించడంతో బ్రహ్మోత్సవాల ఘట్టం ముగుస్తుంది.






## సమ్మక్క సారక్క జాతర ప్రారంభం



**ప్రజాపక్షం/కారేపల్లి:** మండల పరిధి లోని ఎర్రబోడు గ్రామం నందు నిర్వ హించిన సమ్మక్క సారక్క జాతరను వైరా మాజీ ఎంఎల్ఏ లావుడియా రాములు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ పూజారులు ఘనంగా మేళ తాళాలతో స్వాగతం పలికారు. అనంతరం పూజా రులతో కోయ నృత్యం చేశారు. వైరా నియోజకవర్గ ప్రజలు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాల తో జీవించాలని ఆ వనదేవతలను గద్దెల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సీనియర్ నాయకులు ఆడప పుల్లారావు నివాసంలో తేనేరును స్వీకరించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు భూక్యా పద్మా, ఈసాల అలివేలు మంగ, మాజీ సొసైటీ ఛైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు కురసం సత్యనారాయణ, భూక్యా సైదా, నాయకులు అజ్మీర వీరన్న, భూక్యా రామ్ కిషోర్, వాంకుడోత్ విజయ్, ఈదర కోటేశ్వరరావు, కాటేపల్లి నవీన్, ఈదర చలపతి, చాందిని, భూక్యా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ కోసం సర్పంచ్‌కు విద్యార్థుల వినతి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మండల పరిధిలోని పొగలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలకు ప్రహరీ గోడను మంజూరు చేయాలని కోరుతూ నెహ్రూ బాలసభ సభ్యులు శుక్రవారం పొగళ్లపల్లి సర్పంచి మడకం రవికి వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో చాలా నిర్మించిన మరుగుదొడ్లు వినియోగించే విధంగా లేదని, ప్రహరీ గోడ లేని కారణంగా ఆకతాయిలు పాఠశాల ఆవరణను అపరిశుభ్రం చేయడంతో పాటు వర్షాకాల సమయంలో పొలాలు వెళ్లే ట్రాక్టర్లు సైతం స్కూల్ ఆవరణ నుండి వెళ్తుండటంతో ఆటస్థలం ధ్వంసం అవుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అవసరాలకు వినియోగించే విద్యుత్ స్తంభం పాఠశాల గ్రౌండ్ మధ్యలో ఉండటంతో ఆటలు ఆడుకునేందుకు సైతం ఇబ్బందిగా తయారైందని ఈసందర్భంగా సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై సానుకూలంగా స్పందించిన సర్పంచ్ రవి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎక్సలెంట్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**ప్రజాపక్షం/అశ్వాపురం:** జ్ఞానం హక్కు విద్య మొదలైన శక్తులే సరస్వతి మాత అని ఎక్సలెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ లెనిన్ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం అశ్వాపురంలోని ఎక్సలెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ లెనిన్ విజయ్ కుమార్ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత పంచమి వేడుకల్లో పండితుల మంత్రోచ్చారణల మధ్య తల్లిదండ్రులు చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాసం నిర్వహించామని మండలంలోని అన్ని గ్రామాల నుండి తల్లిదండ్రులు అత్యధికంగా పాల్గొన్నారని అన్నారు. కార్యక్రమా అనంతరం నూతనంగా చేరిన విద్యార్థినీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు బహుకరించారు. ఈకార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ త్యాగం మరవలేనిది



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** సుభాష్ చంద్రబోస్ త్యాగం మరవలేనిదని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన చేసిన పోరాటాలను వివరించారు. గొప్ప దేశభక్తుడన్నారు. స్వాతంత్ర పోరాటాలు ఆయన జీవితం త్యాగం ఎప్పటికీ నిలిచిపోతుందని అన్నారు. ఆయన సేవలు దేశ ప్రజలకు స్పూర్తిగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, కల్యాణం నాగేశ్వరరావు, సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, తొ గాటి నాగాచారీ, పిట్టల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.